వినరమ్మా మీ రీ కథను
కొండల నడుమను కో నొకటున్నది
కోనకి నడుమా కొల నొకటుంది
కొలని గట్టునా కోవెల లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ
పూజారింటను పుట్టెను చిన్నది
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా!
అన్నల తమ్ముల కనుగై దుర్గకు
పూజకు పువ్వులు కోసేది
ఏయే వేళల పూసే పువ్వుల
ఆయా వేళల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మ

Register Number :

Name of the Candidate :

**5005**

## B.A. / B.Sc./B.C.A. /B.Music. / B.Dance DEGREE EXAMINATION, 2011

( FIRST YEAR )

**( PART - I : TELUGU )**

( PAPER - I )

**114 / 515. POETRY AND GRAMMAR**

*( Candidates joined during 2009-2010 and after )*

December ] [ Time : 3 Hours

Maximum : 100 Marks

**Turn over**

**I. కిందివాటిలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి** 20

1. జగతీసురేశ్వర! సంతోషచిత్తుండ
వై యున్న నీ ధర్మ మతి సులభము
వృద్ధసమ్మత మిది విత్త మెయ్యది యైన
బ్రాపింప హర్షించు బ్రాహ్మణుండు
తన ధర్మమున నుండు దరల డా ధర్మంబు
గోరిక లతనికి గురియుచుండు
సంతోషి గాడేని శుక్రుడైన నశించు
నిర్ధనుం డయినను నింద్రు బోలు
సంతసించె నేని, సర్వభూత సుహృత్త
ములకు బ్రాప్తలాభ ముదిత మాన
సులకు శాంతులకును సుజనులకును గర్వ
హీనులకును వినతు లే నొనర్తు

2. అనుటయు గాక మిట్లను హంసములతోడ
గతులు నూటొక్కటి గలవు వాన
నొక్కొటొక్కట శతయోజనవ్యాప్తి నే
మెఱయుదు బొడవుగా మీది కెగసి
చనుట యచ్చటనుండి చక్క నేలకు జోడు
పట్టి డిగ్గుట దూరపాత భంగి
సంగతి పరువడి చారులీలాగతి
వక్రయానము వలయ క్రమంబు
లోను గాగ నెట్టు లైనను మీకోరి,
నట్ల పఱచి మేటియంచ యైన
దాని నిపుడ గెలుతు దక్కటి యంచలు
భయము వొంద గాకి పదువు వొంగ.



**II.కిందివాటిలో ఒకదానికి సమాధానం రాయండి** 20

1. రుక్మిణీ కళ్యాణం జరిగిన వైనం
2. కాకి గర్వం అణిగిన విధానం

**III.కిందివాటిలో ఒకదానికి వ్యాసరూప సమాధానం రాయండి** 20

1. పూర్ణమ్మ కథాసారాంశం
2. శేషేంద్ర శర్మ చమత్కారాన్ని వివరించండి

**IV.కిందివాటిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి** 4x5=20

1.పొగడరా నీ తల్లి భూమి భారతిని!
2.కన్నుల కాంతులు కలువల చేరెను
3.జన్మమేల? యెన్ని జన్మములకు?
4.గడవం గా కీలకఱచి కాకము పొఱున్
5.హీనులకును వినతు లే నొనర్తు
6.దుర్గను జేరెను పూర్ణమ్మ

**V. ఉపమాలంకారాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించండి.** 5

**VI. కింది గేయానికి భావం రాయండి** 15

మేలిమి బంగరు మెలతల్లారా!
కలవల కన్నుల కన్నెల్లారా!
తల్లుల గన్నా పిల్లల్లారా!
విన్నారమ్మా యీ కథను
ఆటల పాటల పేటికలారా!
కమ్మని మాటల కొమ్మల్లారా!
అమ్మలగన్నా అమ్మల్లారా!

**Turn over**